
సాహిత్య
నేత్రం
జూలై 2006

[illegible] [illegible] [illegible] [illegible]. 62912/95




# సాహిత్య నేత్రం


త్రైమాస పత్రిక
డోర్నెంబర్ 21-107, సెవన్ రోడ్స్ జంక్షన్ (ఆర్.ఎస్.రోడ్)
కడప - 516 001, ఆం.ప్ర. సెల్ 93474 10689
ప్రధాన సంపాదకులు : శశిశ్రీ

సంపుటి : 12 సంచిక : 12 (July-Sept. 2006)



**గౌరవ సలహా మండలి**

- **కాళీపట్నం రామారావు**
  శ్రీకాకుళం
- **డా॥ వై. బాలశౌరిరెడ్డి**
  చెన్నయ్
- **డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి**
  కడప
- **డా॥ కేతు విశ్వనాథరెడ్డి**
  హైదరాబాద్
- **డా॥ పాపినేని శివశంకర్**
  గుంటూరు
- **వల్లంపాటి వెంకట సుబ్బయ్య**
  మదనపల్లె
- **సింగమనేని నారాయణ**
  అనంతపురం
- **షేక్ హుసేన్ 'సత్యాగ్ని'**
  హైదరాబాద్
- **మాకం అశోక్ కుమార్**
  హైదరాబాద్
- **బి.కె.ఆర్. మూర్తి**
  విజయవాడ



*January, April, July, October*
*Four issues in every year*

**Publisher :**
Shaik Bepari Rahamathulla alias 'SASISREE'

**Printer :**
S. Venkataiah

**Editor :**
Shaik Bepari Rahamathulla alias 'SASISREE'

**Printed at :**
Sri Rama Printers, Trunk Road, Kadapa - 516 001, A.P.,


**ఎడిటోరియల్**

## విడగొట్టడం వాళ్ళ పని - కూడగట్టడం మన పని

ఇప్పుడు ఎవరి నోట విన్నా 'ప్రపంచీకరణ' అనేమాట వినిపిస్తోంది. సభల్లో... చర్చల్లో... సాహిత్యంలో అనివార్యంగా కనిపిస్తోంది. దేశీయత, ప్రాంతీయత, ప్రాదేశికత.... వాటికి సంబంధించిన దేశభక్తి, భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు అన్నీ వేగంగా యిగిరిపోతున్నాయ్.

విద్యా విధానం, వ్యవసాయిక సంవిధానం, జీవన వైవిధ్యం, చివరికి మన ఆహార పదార్థాభిరుచి , వస్త్రధారణ క్రమం, మననించి, మన గడ్డనించి, మన ఇంటి నించి, మన శరీరాల్లోంచి ఎవరో లాగేస్తున్నారు.

సూర్యుడు వెలుగునిస్తున్నాడు. చంద్రుడు వెన్నెల నిస్తున్నాడు. చెట్లు చేమలు గాలి నిస్తున్నాయి. నదులు నీళ్ళిస్తున్నాయి. అవి మారలేదు. గతి తప్పడం లేదు. ఏదైనా తప్పడం జరుగుతూందంటే అది, సర్వోత్కృష్ట మానవజాతే తప్పుతోంది. తప్పు చేస్తోంది. తప్పులోకి తోసుకుని వెళ్ళిపోతోంది.

ఈ దూసుకొచ్చేస్తున్న ఉపద్రవం గురించి... తొలి తొలుత గుర్తించే 'మెంటల్ ఎంటినా' వున్న శక్తులు సృజనకారులైన రచయితలు, కవులు, కళాకారులే ! వాదాల వివాదాలతో ఎడంగా కడంగా వున్న వారంతా యిప్పుడు ఏకీకృతం కావాల్సిన ప్రాణావసరం ఎంతో వుంది. భావితరాలకు ఈతరం రచయితలు దోషులు గానో... 'సైలెంట్ స్పెక్టేటర్స్' గానో దొరికి పోరాదు.

అంతర్జాతీయ స్థాయిలో సామ్రాజ్యవాద శక్తులు చేపట్టిన సాంస్కృతిక సామ్రాజ్యవాద దాడికి దీటుగా వుద్యమ స్ఫూర్తితో ఎదురు నిలువాల్సి వుంది. ప్రవాహంలో కొట్టుకుని పోయే జీవంలేని చెత్తగా కాకుండా - ప్రాణాలున్న ఖేచర, భూచర, జలచరాలుగా ఎదురు యీదాల్సి వుంది.

తెనాలిలో 2006 ఏప్రిల్ 8, 9 తేదీల్లో జరిగిన **అరసం** సభా వేదికపై - ప్రజాకవి కె. శివారెడ్డి అన్నట్లు - "విడగొట్టడం సామ్రాజ్యవాదుల లక్ష్యమైతే - కలపడం, కూడగట్టడం నేటి సాహిత్య లక్ష్యం" కావాలి ! జాతీయ, రాష్ట్రస్థాయిల్లో మన సాంస్కృతిక విధానం సాధించుకోవాలి.



*ఆయన పేరు చెబితే చాలు...*
*కవి సమయాలు - సందర్భాలు సరి చేసుకుంటాయి*
*ఆయన మాట వింటే చాలు*
*అక్షరాలు కెంపులై ప్రకాశిస్తాయి*
*ఆయన్ను చదివితే చాలు*
*వానపాములు సైతం నాగుపాములౌతాయి*
*ఆయనే...*
*కవిత్వంతో సమానంగా సాహిత్య విమర్శ రాస్తున్నవాడు*
*కవిగా, వక్తగా, సంపాదకునిగా, విమర్శకునిగా నలభై "మేదేల" సాక్షిగా, కలం ధర్మం ఆచరిస్తున్న వాడు.. సాహిత్య వుద్యమంలో క్రియాశీల ప్రచారకుడు*
*వర వర రావు !!!!*



విజయసారధి, వరవరరావు, శశిశ్రీ

ఇంటర్వ్యూ

# భూమి ... నీరు లాగే సాహిత్యం కూడా ప్రజల ఆస్థి !

**- వర వర రావు**

తెలుగు సాహిత్యంలో విప్లవ రచయిత, కవి వరవరరావు గారికి ప్రత్యేక స్థానం వుంది. సాహిత్యనేత్రం పాఠకులకు ఆయన్ను పరిచయం చేసే క్రమంలో ఈ సాహిత్య సంభాషణ.

హైదరాబాదు సిటీలో వచ్చిన పనులన్నీ పూర్తి చేసుకొని వున్న నాకు ఓ ఆలోచన తళుక్కున మెరిసింది. విరసంపై నిషేధం ప్రభుత్వం ఎత్తేసింది. జైలు నించి వరవరరావు బయటి కొచ్చారు. ఇప్పుడు ఈ సిటీలో ఎక్కడ వున్నారు... ఎలా ఆయన్ను కలుసుకోవాలని ఆలోచించి.. పత్రికా మిత్రులు కొందరిని గబగబా సెల్‌ఫోన్లో వాకబు చేశాను. చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం కదా - ఫలించింది. అడ్రస్సు... ఇంటి ఫోను నెంబరు దొరి కింది.

ఫోన్లో కలిశాను. ఆప్యాయంగా పలకరించి... రమ్మన్నారు. కథా రచయితలు ఎన్. విజయసారథి, వేంపల్లిగంగాధర్‌తో కలిసి 'సత్యాగ్ని' వెహికల్‌లో 27.04.2006 ఉదయం వెళ్లాం.

హైదరాబాద్ సిటీ... నల్గొండ క్రాస్ రోడ్స్, మలక్‌పేట, సాగర్ రోడ్ బస్‌స్టాప్ వెనుక, లక్ష్మీ అపార్ట్‌మెంట్స్ 203లో వున్నారు. తలుపు తీసే వుంది. పిలిచాను. ఆయన వుంటున్న ఫ్లాట్ చూశాం. చాలా సింపుల్ లైఫ్ గడుపుతున్నారని పించింది. పెదాలపై సహజమైన చిరునవ్వు, గుండెలోతుల్ని చూసే మెరుపు కళ్ళతో వరవరరావు ఎదురొచ్చి, కూర్చో మంటూ ఆహ్వానించారు. మంచినీళ్ళు... మంచి టీ మర్యాదలు... సాహిత్య నేత్రం గురించి అడిగి తెలుసుకున్నారు. పత్రికను మళ్ళీ తేవడం ఆహ్వానించ దగినదిగా చెప్పారు.

ఇంటర్వ్యూ చేస్తామనే లోగా - మరో కథా రచయిత శ్రీపతి గారు వచ్చారు. ఆయన కాసేపు వుండి... మేం వచ్చిన విషయం గ్రహించారు... సెలవు తీసుకుని వెళ్ళి పోయారు.

అందరు అడిగే తొలి ప్రశ్న ఏముంటుంది ? మీ సాహిత్య రంగ ప్రవేశం ఎలా ఎప్పుడు ఎవరి స్ఫూర్తితో ప్రారంభమైందనే విషయమే కదా ! అదే నేనూ అడిగాను.

వివిఆర్ : మా సొంత ఊరు వరంగల్ జిల్లాలోని చిన్న పెండ్యాల. పొట్లపల్లె రామారావు అని వుండే వారు. ఆయన అప్పటికే మంచి కథా రచయిత, కవి కూడా.

ఈ మధ్యనే డా. ముదిగంటి సుజాతరెడ్డి గారు ప్రచురించిన కథా సంకలనంలో ఆయన రాసిన "చుక్కలు" అనే కథ కూడా వచ్చింది. బాల్యంలో నాపై ఆయన ప్రభావం పడింది. ఆయనే నాకు స్ఫూర్తి.

అంతే కాకుండా మా కుటుంబంలో అందరం రచయితలమే. మా పెద్దన్నయ్య పెండ్యాల రామానుజరావు అలాగే మా మరో అన్నయ్య పెండ్యాల శేషగిరిరావు ఇద్దరూ రచయితలే ! కథలు, కవిత్వం, వ్యాసాలు చాలానే రాశారు. శేషగిరి రావు అయితే "దాంపత్యం" కథా సంకలనమే వేశారు. అందులో ఆయన రాసిన కథలు వున్నాయ్.

మా కుటుంబ వాతావరణమే నన్ను సాహిత్య కారుణ్ణి చేసింది మరి.

ఇక్కడ మరో విషయం కూడా చెప్పాలి మీకు. పొట్లపల్లె రామారావు అన్నానే ఆయన ఆ రోజుల్లో సంఘసంస్కరణ వాది కూడా. మా అన్నయ్యలు ఇద్దరితో కలిసి వూర్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిం చారు. రామారావుగారు, కాళోజి నారాయణ రావు సమానులు !

మా వూర్లో వితంతు వివాహాలు కూడా ఆ రోజుల్లో జరిపారు. అంతెందుకు స్వయాన మా అక్కగారు కె.పి. అండమ్మ. ఆమెకు కూడా వితంతు వివాహం జరిపించారు.

ఒకవైపు సంఘసంస్కరణ ఉద్యమాలు, మరో వైపు సాహిత్య సభలు... దీనితో సహజంగానే స్పందించిన నేను, ఒక రచయిత అయ్యేందుకు ఈ పరిస్థితులంతా దోహదం చేశాయ్.

ఈ సందర్భంగానే మీకు మరో విశేషం కూడా చెప్తాను. అసలు రాజకీయంగా మాది కాంగ్రెస్ కుటుంబం.

మా పెద్దన్నయ్య పెండ్యాల రామానుజరావు ఆ రోజుల్లోనే వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన

చాలా పోరాటాల్లో పాల్గొన్నారు. ప్రజల్ని కూడ దీసి నైజాం వ్యతిరేక రాజకీయ వుద్యమాలు నిర్వహించారు.

**ప్రశ్న : (ఇలా చెప్తుంటే అక్కడ మా ముగ్గుర్లోంచి ఒకరు) మీ చదువు, వుద్యోగం గురించి కూడా చెప్పండి అన్నారు.**

వివిఆర్ : వరంగల్‌లోను, ఇక్కడ సెంట్రల్ యూనివర్శిటీలో నా చదువు సాగింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయ్యాక – "తెలంగాణ విమోచనోద్యమం–తెలుగునవల–సమాజ సాహిత్య సంబంధాల విశ్లేషణ" అనే విషయంగా రిసర్చ్ చేశాను.

నా మొట్ట మొదటి ఉద్యోగం డైరెక్టరేట్ ఆఫ్ ఆడియో విజువల్ పబ్లిసిటీలో 1965లో చేరాను. తర్వాత జడ్చర్లలోని సికెఎం కాలేజీ లెక్చరర్‌గా 1968లో చేరడం... అక్కడే 1998 వరకు పనిచేసి రిటైర్మెంట్ తీసుకోవడం జరిగిపోయింది.

మీ కడప జిల్లాకు చెందిన సొదుం సోదరులు.. సొదుం జయరాం, సొదుం రామ్మోహన్ తరుచూ జడ్చర్ల బస్టాండ్‌లో కలుసుకునే వాళ్ళం. ఆవిధంగా కలుసుకున్నప్పుడు ఎన్నో సాహిత్య విషయాలు మాట్లాడుకునే వాళ్ళం.

**ప్రశ్న : (మరో ఎడకమిక్ ప్రశ్న మరో మిత్రున్నించి వచ్చింది...) దాదాపు 40 ఏళ్ళుగా కవితా రచనలో వున్న మీరు... మీ పోయెటిక్ స్పెస్‌మెన్స్‌గా మీ రచనలు కొన్నింటిని పేర్కొం టారా?**

వివిఆర్ : చలినెగళ్ళు, జీవనాడి, ఊరేగింపు, స్వేచ్ఛ, సముద్రం (లాంగ్ పోయెమ్), భవిష్య చిత్ర పటం, ముక్త కంఠం, ఆ రోజు, ఉన్నదేదో వున్నట్లు... ఇరాక్‌పై రెండు వుస్తకాలు బాగ్దాద్ చంద్రవంక, మౌనం యుద్ధనౌక

కుక్క–లైకాను, సోవియట్ చంద్ర మండల యాత్ర నేపథ్యంగా "సోషలిస్టు చంద్రుడు" రాశా. గోరాగారి – తెలుగు స్వతంత్రలో అదివచ్చింది.



**శ్రీపతి, వరవరరావు, శశిశ్రీ**

**ప్రశ్న : (కొద్ది కొద్దిగా లోతుల్లోకి పోవాలనే ఆలోచనతో) విరసం ఆవిర్భావ నేపథ్యం గురించి ఇప్పటి తరం వారికి వివరిస్తారా ?**

వివిఆర్ : విప్లవ రచయితల సంఘం – విరసం ఆవిర్భావం, అందులో నా ప్రవేశం గురించి చెప్పాలంటే గతం కొంత చెప్పాలి. శ్రీశ్రీ పుట్టిన రోజు 15 అంటారే కానీ, నిజానికి ఏప్రిల్ 10వ తేదే ఆయన పుట్టిన రోజు. శ్రీశ్రీ షష్టిపూర్తి సందర్భంగా జులై 7, 1970లో సభ ఏర్పాటు అయ్యింది. పేరుకు అది సంప్రదాయమైన షష్టిపూర్తి సభ అయినప్పటికీ స్వభావరిత్య విరసం ఏర్పాటుకు అవకాశం ఇచ్చింది.

విరసం ఏర్పాటు నాటికే లబ్ధ ప్రతిష్టులై వుండిన శ్రీశ్రీ, కె.వి. రమణారెడ్డి, కొడవటి గంటి కుటుంబరావు, రావిశాస్త్రి, కాళీపట్నం రామారావు తదితరులు (అరసం). అలాగే ఆనాటి దిగంబర కవులైన ఆరుగురిలో నగ్నముని, చెరబండరాజు, జ్వాలాముఖి, నిఖిలేశ్వరరావు నలుగురు మరి అదే విధంగా తిరుగుబాటు కవులుగా వుండిన టంకశాల అశోక్, లోచన్, వరవరరావు అయిన నేను కలిసి విరసం జులై 7, 1970లో ఏర్పడింది.

విరసం – భూస్వామ్య సామ్రాజ్యవాద సంస్కృతికి వ్యతిరేకంగా, ప్రజాసంస్కృతికి అనుకూలంగా తన లక్ష్యం చేసుకుని పనిచేస్తోంది.

కాలక్రమేణ–విరసం ఆలోచన, విధానాలతో ఏకీభవించలేని చాలా మంది వెళ్ళిపోయారు. కానీ, వారంతా బయటికి పోయినా విరసం మాత్రం నాటి నించి నేటి వరకు ప్రజాపక్షంగా నిలిచింది. ఎన్నో ల్యాండ్ మార్క్స్ సాధించుకుంటూ వస్తూనే వుంది.

**ప్రశ్న : ప్రస్తుత సాహిత్య, సాంస్కృతిక రంగాల గురించి మీ అభిప్రాయం తెలుపుతారా !?**

సాహిత్యం కూడా – భూమి, నీరు లాగే ప్రజల ఆస్థి.

సాహిత్యం, సంస్కృతి ప్రజల సొత్తు అవాలి. ఆ దిశలో విరసం కృషి జరుగుతోంది ! అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశ సంస్కృతిని ఆక్రమించి, ధ్వంసం చేస్తోంది. దీనితో మనతనం, మన భూమితనం, మన సంస్కృతి ఘోరంగా దెబ్బ తింటూంది. ఇది సాంస్కృతిక దాడి. ఈ దాడి నించి చాలా జాగ్రత్తగా చాలా తొందరగా బయట పడి, ప్రతి ఘటించాల్సి వుంది. ఇది రచయితలందరి బాధ్యత. ఈ సాంస్కృతిక దాడి ప్రపంచీకరణలో భాగంగా జరుగుతున్నదే ! మన పాలనా వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థకు వూడిగం చేస్తోంది. అమెరికా సాంస్కృతిక దాడికి అవకాశం ఇస్తోంది.

"నా వైఖరిని అనుసరిస్తే... అనుకూలంగా వ్యవహరిస్తే... ఆ దేశం ప్రజాస్వామ్య వాది అంటాను. వ్యతిరేకిస్తే టెర్రరిస్టు" – అని స్పష్టంగా చెబుతున్నాడు బుష్. ఈవాళ బుష్ సామ్రాజ్యవాద పోకడలు ప్రపంచం అనుభవంలోకి వస్తున్నాయి.

**ప్రశ్న : అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం 70వ వార్షికోత్సవాలు తెనాలి పట్టణంలో ఏప్రిల్ 8, 9 (2006) రెండు రోజుల పాటు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. అరసం నిర్వాహకులు, యితర విరసం, జన సాహితి, దళిత సంఘాల ప్రతినిధులను కూడా ఆహ్వానించారు. వర్తమాన భారతీయ పరిస్థితులు... సాహిత్య సందర్భాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక స్పష్టమైన సాంస్కృతిక విధానం అవసరం అని... అందుకోసం అన్ని వర్గాల, సంఘాల రచయితలు, కళాకారులు ఐక్య వుద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.**

వివిఆర్ : నేను ఆ సభలకు హాజరు కాలేక పోయాను. ప్రపంచ వ్యాప్తంగా.. మనదేశంలోను, రాష్ట్రంలోను అన్ని రంగాల విధ్వంసం జరుగుతోంది. సామ్రాజ్యవాదానికి అసమానత్వం అనేదే ఒక లక్షణం. ఇక్కడ మీకో విషయం చెప్పాల్సి వస్తుంది. లాటిన్ అమెరికన్ కవి – ఆంగ్‌స్టిన్ నాటో. ఆయన ఒక కవిత రాశాడు. అది చాలా ప్రసిద్ధమైంది.

"ఎప్పుడో ఒకరోజు వస్తుంది

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=918](http://kinige.com/kbook.php?id=918)**

* * *

**Read other issues of Sahitya Netram Magazine @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=285](http://kinige.com/kbrowse.php?via=author&id=285)**